క్లుప్తంగా

శాస్త్రోక్తంగా నవగ్రహ హోమం

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం నవగ్రహ హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా యాగశాలలో ఉదయం నవగ్రహ హోమం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహా శాంతి అభిషేకం, నవగ్రహ కలశాభిషేకం నిర్వహించారు. హోమ మహోత్సవాల్లో భాగంగా ఈనెల 10వ తేదీ ఆదివారం నుంచి 18వ తేదీ వరకు శ్రీకామాక్షి అమ్మవారి హోమం(చండీయాగం) జరగనుంది. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మారుతి హాస్పిటల్‌లో అరుదైన చికిత్స



పేషెంట్‌తో డాక్టర్లు

తిరుపతి తుడా: క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు పెట్టింది పేరు శ్రీ మారుతి హాస్పిటల్ అని ఎండీ డాక్టర్ మారుతీకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తికి చెందిన 65 ఏళ్ల వ్యక్తికి తమ ఆస్పత్రికి రాగా ఆయనను ఇంటర్నేషనల్ పలమనాలజిస్ట్ డాక్టర్ ఎంపీ నరసింహా పరీక్షించి ఛాతి మధ్యభాగంలో పెద్దక్యాన్సర్ గడ్డ ఉందని నిర్ధారించారని చెప్పారు. సీటీవీఎస్ సర్జన్‌తో కలిసి క్యాన్సర్ గడ్డను శనివారం తొలగించారని తెలిపారు. ఆపరేషన్ తర్వాత పేషెంట్ చాలా ఆరోగ్యంగా ఉన్నారని తెలియజేశారు.

శ్రీవారి సేవలో హీరో నిఖిల్



శ్రీవారి ఆలయం వెలుపల నిఖిల్

తిరుపతి క్రైమ్: కార్తికేయ సీక్వెల్‌తో పాటు మరికొన్ని కొత్త సినిమాలు తీస్తున్నట్లు ప్రముఖ హీరో నిఖిల్ సిద్ధార్థ తెలిపారు. శనివారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడికి తలనీలాలు తీయించేందుకు తిరుమలకు వచ్చినట్లు తెలిపారు.





ఆపద్బాంధవికి చెదలు

కోట్లాదిమందికి ప్రాణం పోసిన ఆపద్బాంధవి.. ఎలాంటి సమయంలో అయినా ప్రమాదంలో ఉన్నవారిని ఆఘమేఘాల మీద వచ్చి అక్కున చేర్చుకుని ఆస్పత్రికి చేర్చే 108 వాహనాలను చెదలు తినేస్తున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఆరోగ్యశ్రీకి అనుబంధంగా 108 వాహనాలు విస్తృత సేవలు అందించాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వీటి నిర్వహణ అద్భుతంగా ఉండేది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీతో పాటు వీటిని కూడా నిర్వీర్యం చేస్తోంది. తిరుపతిలోని 108 వాహనాల జిల్లా కార్యాలయంలో చాలా వాహనాలను పక్కన పెట్టేశారు. అలాగే తిరుపతి రుయా ఆస్పత్రి ఆవరణలోని చెట్ల పొదల్లో 108 వాహనాలు నిలిపి ఉంచడంతో చెదలు పడుతున్నాయి.

– మోహన్‌కృష్ణ కేతారి, సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

కూటమి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేత నాగసుబ్బారెడ్డి

తిరుపతి కల్చరల్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా అధికారం చేపట్టి ఐదు నెలలు కావొస్తున్నా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రత్యేక కార్యక్రమ నిర్వాహకులు నాగ సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈనెల 11న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 26వ తేదీన తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, లోకేష్ ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం చలో అసెంబ్లీ నిర్వహిస్తామని కార్మికులు పెద్దఎత్తున కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై శ్రీహరి



బంగారు తిరుచ్చిపై భక్తులను కటాక్షిస్తున్న శ్రీవారు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం బంగారు తిరుచ్చిపై భక్తులకు అభయమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరుడి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో ఊంజల్‌సేవ చేపట్టారు. అనంతరం స్వామివారు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశక్తిపీఠంలో టీటీడీ చైర్మన్ పూజలు



శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాతాజీ రమ్యానంద భారతీ ఆశీస్సులు తీసుకుంటున్న టీటీడీ చైర్మన్

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు సమీపంలో గల శ్రీశక్తిపీఠంలో టీటీడీ చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం పీఠంలో కొలువైన శ్రీవారాహీదేవికి, శ్రీమరకతశక్తి కాళీదేవి, శ్రీకూష్మాండదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశక్తిపీఠం వ్యవస్థాపకులు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాతాజీ రమ్యానంద భారతీల ఆశీస్సులు పొందారు.

శాతవాహన వర్సిటీ వీసీకి సన్మానం



వీసీ ఉమేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రొఫెసర్ వైవీ రామిరెడ్డి

తిరుపతి సిటీ : తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథిగృహంలో శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ యు.ఉమేష్ కుమార్‌ను శనివారం అఖిల భారతీయ రాష్ట్రీయ సాక్షిక్ మహాసంఘ్ ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ వై.వి.రామిరెడ్డి తన సతీమణి మంజులతో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపు రావడం ఎంతో ఆనందదాయకమని కొనియాడారు. ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర ట్రెజరర్ ప్రొ.ఎం.రాజశేఖర్, డా.ఎస్.బాలసుబ్రహ్మణ్యం, డా.వి.మంజునాథ్ పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో మంత్రి పార్థసారథి



అమ్మవారి ఆలయం వెలుపల మంత్రి పార్థసారథి

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని శనివారం సాయంత్రం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని, అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

రాయలచెరువులో వాటర్ స్పోర్ట్స్ ట్రయల్ రన్



రాయలచెరువులో బోటింగ్ చేస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువులో శనివారం ర్యాపిడ్ స్పోర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో వాటర్ స్పోర్ట్స్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఇందులో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ చైర్మన్ రవి నాయుడు, కయాకింగ్ వాటర్ స్పోర్ట్స్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొని బోట్లలో విహరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా రాయలచెరువును తీర్చిదిద్దుతామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే పులివర్తి నాని గంగిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులకు వేరుశనగ విత్తన కాయల పంపిణీని ప్రారంభించారు.

మహిళలకు ఉచిత శిక్షణ

చంద్రగిరి : చంద్రగిరిలో ఈనెల 15వ తేదీ నుంచి 30 రోజులు మహిళలకు ఆర్యావర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ పి.సురేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతానికి చెందిన 19 నుంచి 45 ఏళ్లలోపు మహిళలు అర్హులని పేర్కొన్నారు. కనీస విద్యార్హత 10వ తరగతి చదువుకుని ఉండాలని తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన వసతి, రానుపోను ఒక్కసారి చార్జీలు ఇస్తామని వెల్లడించారు. శిక్షణ పూర్తయిన తర్వాత ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని తెలిపారు. ఆసక్తిగల వారు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, 4 పాసుపోర్టు సైజు ఫొటోలు తీసుకుని వచ్చి సంస్థలో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. వివరాలకు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, 11-48 ద్వారకానగర్ (రాయల్ విక్టరీ స్కూల్ దగ్గర) కొత్తపేట, చంద్రగిరి, 79896 80587, 94949 51289 సంప్రదించాలని కోరారు.

ఘనంగా చెవిరెడ్డి జన్మదిన వేడుకలు





భారీ కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పక్కన తుడా మాజీ చైర్మన్ మోహిత్‌రెడ్డి, శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపీపీ చిలమంద మునిక్రిష్ణ

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం 7 గంటల నుంచే స్థానిక నేతలతో పాటు ఒంగోలు, తిరుపతి, చిత్తూరు జిల్లాల నుంచి పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున చెవిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గజమాలలతో సత్కరించారు.

100 కేజీల భారీ కేక్ కట్ చేసిన చెవిరెడ్డి

అభిమానులు తీసుకువచ్చిన 100 కేజీల భారీ కేక్‌ను చెవిరెడ్డి తన కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరి సమక్షంలో కట్ చేశారు. శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ వేద పండితులు చెవిరెడ్డి, కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. అంతకుముందు చెవిరెడ్డి దంపతులు పలు ఆలయాల్లో పూజలు చేశారు. ఉదయం పద్మావతిపురంలో టీటీడీ మాజీ చైర్మన భూమన కరుణాకర రెడ్డి ఇంటికి వెళ్లి ఆశీస్సులు తీసుకున్నారు. అలాగే వర్సిటీ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ యూనివర్సిటీలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

24న సామూహిక కోలాట ప్రదర్శన



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి

తిరుపతి కల్చరల్: వినూత్న రీతిలో వండర్ బుక్ ఆఫ్ రికార్డు కోసం ఈనెల 24న ఉదయం 9 గంటలకు ఎస్వీయూలోని శ్రీజ్ఞానప్రద వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అన్నమయ్య సంకీర్తనకు 2024 మందితో సామూహిక కోలాట నృత్య ప్రదర్శన చేపడుతున్నట్లు శ్రీఅన్నమయ్య డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు శ్రీరామ్‌బాబు, ఆర్‌కే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ అధినేత డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సామూహిక కోలాట ప్రదర్శనకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు

మన తిరుపతి పట్టణ గృహిణులకు మాత్రమే

AGE: 30-45Y. EDUCATION. MIN. DEGREE

SALARY: 14000+7000 + INCENTIVES + YEARLY BONUS

PF + ESI (FAMILY HEALTH CARDS)

OFFICE TIMINGS: 9.30 A.M TO 11.30 A.M. / 3.00 PM TO 5.00 PM.

D.No.23-8-156/A, 2nd Floor, Above ICICI Bank, M.R.Palli, TIRUPATI. 99638 35858

ఆత్మీయ సన్మాన ఆహ్వానం



నిగర్వి... సౌమ్యులు... స్నేహశీలి.... ఆశ్రితులను ఆదుకునే నైజం...

కష్టంలో వెన్నుదన్నుగా నిలిచే వ్యక్తిత్వం... అవసరమైతే పోరాడే ధీరత్వం...

ఎంత ఎదిగినా అంతగా ఒదిగి ఉండే స్వభావి

తిరుమల తిరుపతి దేవస్థానముల పాలకమండలి

సభ్యులుగా 2వ సారి నియమితులైన

శ్రీ జి. భాను ప్రకాష్ రెడ్డి గారికి

మిత్ర బృందం చే గౌరవ ఘన సత్కారం

తేదీ: నవంబర్ 10, 2024 సమయం: ఉ|| 10 గం|| లకు

వేదిక: మహతి ఆడిటోరియం, తిరుపతి

అందరూ ఆహ్వానితులే!

ఈ భానుడు అందరి వాడు

టీటీడీ పాలక మండలి సభ్యుడిగా 2వ సారి ప్రమాణస్వీకారం చేసిన భానుప్రకాష్ రెడ్డి

పాలక మండలి పిలుపు... కృషికి తగిన గుర్తింపు...



కరోనా సమయంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న భానుప్రకాష్ రెడ్డి

తిరుపతి: బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి అంటే రాష్ట్రంలో అందరికీ సుపరిచితులే. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలన్నా, సనాతన ధర్మమంటే ఆయనుకు ఉన్న మక్కువ, ఆయన నైజమే భానుప్రకాష్ రెడ్డికి ఆ గుర్తింపు తీసుకువచ్చింది. స్వచ్ఛమైన స్ఫటికను పోలిన మోము... నుదుట సింధూర తిలకం... కాషాయ వస్త్రధారణ... చెరగని చిరునవ్వు... చెదరని ఆత్మవిశ్వాసంతో... భారతీయ ఆధ్యాత్మిక ఆత్మకు ప్రతిరూపంలా ఉంటారాయన.

సనాతన ధర్మమంటే ప్రాణం :

పాఠశాల స్థాయి నుంచే సనాతన ధర్మమంటే ఆయనకు ప్రాణం. సమాజ సేవంటే ఇష్టం. సంస్కృతీ సంప్రదాయాలకు నష్టం వాటిల్లినా... సనాతన ధర్మానికి ఎక్కడ వీసమెత్తు హాని కలిగినా అక్కడ ఆయన ఓ పోరాటమై నిలుస్తారు. మచ్చుకు... పేరూరులోని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి మాతృమూర్తి వకుళామాత ఆలయం శిథిలమైపోయి, పూర్తిగా కనుమరుగై పోతున్న తరుణంలో వకుళమ్మ ఆలయ పునరుద్ధరణకు ఏకంగా 15 సంవత్సరాలపాటు పట్టువిడువక కృషిచేసారు. ధార్మిక సంస్థలలో భక్తుల ఇబ్బందులు, సౌకర్యాల కల్పన, భద్రత, హిందూత్వం... ఇలా ప్రతీ అంశంపై గళం వినిపించడంలో ఆయన అందరికంటే ముందుంటారు. లెక్కకు మిక్కిలిగా చేసిన పోరాటాలతో ఆయన రాష్ట్రంలోనే తనకంటూ ఓ గుర్తింపును పొందారు.

సమాజంపట్ల బాధ్యత :

ఆధ్యాత్మికమే కాదు... సమాజమన్నా ఆయనకు ఓ బాధ్యత ఉంది. ప్రకృతి విపత్తులు కలిగినా ఆయన ఆపన్న హస్తమై వస్తారు. కోవిడ్ సమయంలో తినడానికి తిండి, తాగడానికి నీరు దొరకని పరిస్థితుల్లో ఆహార పదార్థాలు చేయించి వందలాదిమందికి అందించారు. మాస్కులు, శానిటైజర్లు, పండ్లు, మంచినీరు మరియు ఇతర అవసరమైన అన్నింటిని సరఫరా చేశారు. వరదలతో తిరుపతి నగరం అతలాకుతలమైనపుడు పేదలు, బడుగు బలహీనులకు ఆయన బాసటగా నిలిచారు. అక్కడా, ఇక్కడా అని ఆయనకు తేడాలేదు... చెన్నై నగరాన్ని వరదలు ముంచెత్తినపుడు కూడా నేనున్నానంటూ అక్కడకు చేరుకుని అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఇలా ఆధ్యాత్మికత, సామాజికసేవ, దయాగుణం రంగరించుకున్న మంచి మనసున్న మనిషి శ్రీ జి.భానుప్రకాష్ రెడ్డి.

భారతీయతే ఊపిరిగా...



తిరుపతిలో వరద బాధితుల సహాయార్థం నీరు పంపిణీ చేస్తున్న చేస్తున్న భానుప్రకాష్ రెడ్డి

సనాతన ధర్మం, సంస్కృతీ సంప్రందాయాల పరిరక్షణకు నడుం బిగించి... మరోవైపు సమాజ సేవకు పాటుపడుతూ... కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి సేవకై పరితపించే ఆయన మనస్సును గ్రహించి... అనుగ్రహించి ఆ శ్రీనివాసుడే తన కొలువుకు మళ్లీ ఆహ్వానం పంపారు. శ్రీవారి అనుగ్రహంతో రెండవసారి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులై నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ధర్మంపట్ల ఆయనకున్న అనురక్తి, సంస్కృతి పరిరక్షణపట్ల నిబద్ధత, సమాజంపట్ల బాధ్యత, సేవా గుణం, అన్నింటికీ మించి శ్రీవారిపట్ల భక్తి ఆయన అంచెలంచెలుగా ఎదిగేందుకు సోపానాలౌతున్నాయనడంలో సందేహం లేదు.

ADVT



పేద ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ



వరద బాధితుల సహాయార్థం ఆహారం, నీరు పంపిణీ చేస్తూ..



కరోనా సమయంలో పండ్ల పంపిణీ